ప్రజాస్వామిక హక్కులకు గ్యారెంటీ ఇవ్వాలి

ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి: మావోయిస్టు పార్టీ

కొత్తగూడెం క్రైం, జనవరి 2: తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజాపాలన' కార్యక్రమంలో వస్తున్న సమస్యలపై స్పందించి వాటిని వెంటనే పరిష్కరించాలని సీపీఐ మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ సదర్భంగా ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరుతో మంగళవా సోషల్ మీడియాలో లేఖ విడుదలైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలపై గ్రామగ్రామాన 'ప్రజా పాలన' కార్యక్రమం నిర్వహిస్తోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందులో ప్రజలు తమ సమస్యలపై పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందిస్తున్నారని అన్నారు. అయితే వాటికి పరిష్కారం చూపించాల్సి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అయితే, భద్రాద్రి జిల్లాలోని పలు సమస్యలను తమ పార్టీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నట్లు చెప్పారు. పౌర ప్రజాస్వామిక హక్కులకు గ్యారెంటీ ఇవ్వాలని, ఎన్ఐఏ దాడులను, ఉపా చట్టాన్ని, దేశ ద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని, అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన ఉద్యమకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు, అవినీతికి పాల్పడినా, ప్రజలపై అప్రజాస్వామికంగా వ్యవహరించినా ప్రజలు తగిన గుణపాఠాన్ని నేర్పిస్తారని హెచ్చరించారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 2: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య బలిహరణం, నిత్య హోమాలు, నిత్య పూజలు భక్తి, శ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులకు నిత్య కల్యాణం నిర్వహించారు.

వైభవంగా రామయ్యకు రాపత్తు సేవ

భద్రాచలం, జనవరి 2: భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని మండపంలో మంగళవారం రాపత్తు సేవను అర్చకులు సంప్రదాయబద్ధంగా జరిపారు. తొలుత స్వామివారిని అలంకరించి హనుమత్ వాహనంపై ఉంచి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన జరిపి, శ్రీరామ అష్టోత్తర శత నామార్చన జరిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు, డీఎల్‌పీవో పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

క్రికెట్ పోటీలకు భద్రాచలం యువతి ఎంపిక

భద్రాచలం, జనవరి 2: రాష్ట్ర ఎస్‌జీఎఫ్ ఉమెన్స్ అండర్–17 క్రికెట్ పోటీలకు భద్రాచలం పట్టణానికి చెందిన అనన్య ఎంపికైంది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎంపికైంది. అనన్య పట్టణంలోని బెస్ట్ అకాడమీలో క్రికెట్‌లో శిక్షణ తీసుకుంది. భద్రాచలంబెస్ట్ అకాడమీ కోచ్‌లు లలిత్ సుకుమార్, కుప్పాల తేజ, ఆనంద్ పాల్ ఆమెకు అభినందనలు తెలిపి జాతీయ క్రికెట్‌లో కూడా ఆడాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు సన్మానం

చర్ల, జనవరి 2: భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును మండలంలోని బీఎస్ రామయ్యనగర్‌కు చెందిన ఆదివాసీలు మంగళవారం సన్మానించారు. అనేక ఏళ్లు తమ గ్రామంలో సమస్యలున్నాయని ఆదివాసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో కరెంటు లేదని, పోడుభూములకు పట్టాల ఇప్పించాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, జనవరి 2: దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారిని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం దర్శించుకున్నారు. తొలుత ఎమ్మెల్యేకు అర్చకులు, కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

ఇరుముడి పూజల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట, జనవరి 2 : దమ్మపేట మండలం మొద్దులగూడెంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వాముల నుంచి 'మెచ్చా' ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు దొడ్డా రమేశ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

టేకులపల్లి, జనవరి 2: మండలంలోని బోడు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022–23సంవత్సరంలో జరిగిన పనులపై మంగళవారం సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఇర్పా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ అయితా సురేశ్ ఆధ్వర్యంలో పనులపై తనిఖీ నిర్వహించారు. మండలంలో 36 గ్రామ పంచాయతీల్లో 12 బృందాలుగా 11 రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. ఏపీవో కే శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, తనిఖీ బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికులకు వైద్య పరీక్షలు

కొత్తగూడెం అర్బన్, జనవరి 2: కార్మిక గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికుడూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని భవన నిర్మాణ రంగ కార్మిక మండలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల రాంచందర్ కోరారు. పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో భవన రంగంలోని వివిధ విభాగాల కార్మికులకు మంగళవారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FLAT FOR SALE

★ కొత్తగూడెం, గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్, 1st Floor, 2nd Floor అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్‌బెడ్ రూం ప్లాట్లు కబ్‌బోర్డ్స్ కలిగి ఉంది. బ్యాంక్ లోన్ సౌకర్యంకలదు., సెల్ : 9398923124
KMM

FLAT FOR SALE

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి
- కలెక్టర్ ప్రియాంక ఆల
- కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ప్రియాంక ఆల, అధికారులు, కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కేటీపీఎస్ సీఈలు

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 2 (నమస్తే తెలంగాణ): అధికారులు అంకితభావంతో పనిచేయాలని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల ఆకాంక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వహించి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. గత నెల 28 నుంచి ప్రారంభమైన గ్రామసభలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లోనూ పనిచేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సహా అధికారులందరూ పుష్పగుచ్ఛాలు అందించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్‌రాజు, జడ్పీ సీఈవో విద్యాలత, వివిధ శాఖల అధికారులు, సంగం వెంకట పుల్లయ్య, రామారావు, రాంరవి తదితరులు అందించారు.

జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లాలి : జడ్పీ చైర్మన్

కొత్తగూడెం టౌన్/ పాల్వంచ, జనవరి 2: కొత్త ఏడాదిలో భద్రాద్రి జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు ఆకాంక్షించారు. న్యూ ఇయర్ సందర్భంగా ఐడీవోసీలో కలెక్టర్ ప్రియాంకను మంగళవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

కలెక్టర్‌ను కలిసిన కేటీపీఎస్ సీఈలు

కలెక్టర్ ప్రియాంకను కేటీపీఎస్ సీఈలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు, ఏడో దశ సీఈ వెంకటేశ్వరరావు, ఏడీఈలు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

భద్రాచలం, జనవరి 2: నూతన సంవత్సరం సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును పలువురు అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం ప్రత్యేక జైలు అధికారి జిడుగు ఉపేందర్, భద్రాచలం, తహసీల్దార్ టీ శ్రీనివాస్, భద్రాచలం ప్రత్యేకాధికారిణి బీ నాగలక్ష్మి, నాయకులు, అభిమానులు, పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యే ఇంటికెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలం : ఎమ్మెల్యే వెంకట్రావుకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ శ్రీనివాస్, భద్రాచలం స్పెషల్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్, స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పాల్వంచ డీఎస్పీ వెంకటేశ్

ఎమ్మెల్యే పాయంను కలిసిన పాల్వంచ డీఎస్పీ

మణుగూరుటౌన్, జనవరి 2: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును పాల్వంచ డీఎస్పీ ఎన్ వెంకటేశ్, సీఐ వినయ్ కుమార్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఇల్లెందు ఏరియా జీఎం

ఇల్లెందు రూరల్, జనవరి 2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి పూల మొక్కను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం మల్లారపు మల్లయ్య, ఎస్టేట్ అధికారి శివకుమార్ పాల్గొన్నారు. జేకే ఓసీలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, పూర్ణ చందర్, చిన్నయ్య, శివప్రసాద్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి : ఐటీడీఏ పీవో

భద్రాచలం, జనవరి 2: ఆదివాసీ గిరిజనుల పిల్లల విద్యాభివృద్ధికి, వారి సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక శ్రద్ధతోపనిచేసి వారి మన్ననలు పొందినప్పుడే వారి జీవితానికి మార్గదర్శకులుగా మారుతామని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో న్యూఇయర్‌ను సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పీవో మాట్లాడుతూ గిరిజనుల విద్యాభివృద్ధికి విద్యాశాఖాధికారులు కృషి చేసి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యను బోధించాలని, టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, జీసీసీ డీఎం తానాజీ, ఎస్‌వో సురేశ్‌బాబు, ఏడీ అగ్రికల్చరల్ భాస్కరన్, ఏసీఎంవో రమణయ్య, గురుకుల ఆర్‌సీవో వెంకటేశ్వర రాజు ఏటీడీవోలు, ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

ఇల్లెందురూరల్ : కేక్ కట్ చేస్తున్న ఏరియా జీఎం

కుటుంబానికి ఒక దరఖాస్తు చాలు

- ఆందోళన వద్దు.. అర్హులందరికీ అన్ని పథకాలు వర్తిస్తాయి..
- ఆధార్‌లో 'ఆంధ్రప్రదేశ్' అని ఉన్నా దరఖాస్తు ఇవ్వొచ్చు
- గ్రామసభల పరిశీలనలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు

ప్రజాపాలన కార్యక్రమంలో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదనరాజు

సుజాతనగర్ మండలం గుడితండాలో గ్రామసభను సందర్శించిన జడ్పీ సీఈవో విద్యాలత

కొత్తగూడెం అర్బన్/ చుంచుపల్లి/ కొత్తగూడెం టౌన్/ పాల్వంచ రూరల్, జనవరి 2 : ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు సరిపోతుందని అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, జడ్పీ సీఈవో విద్యాలత సూచించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, అర్హులందరికీ అన్ని ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో కొనసాగుతున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల గ్రామసభలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామసభల్లో దరఖాస్తుదారులు ఎవరు ఏ పథకానికి దరఖాస్తు చేస్తున్నారో గమనించి వారికి తెలియజేయాలని, పూర్తి చేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అయితే ఆధార్ కార్డుల్లో 'ఆంధ్రప్రదేశ్' అని ఉండడంతో ఆలా మంది దరఖాస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అలాంటి ఆందోళన ఏమీ అవసరం లేదని, 'ఆంధ్రప్రదేశ్' అని ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. చుంచుపల్లి రామాంజనేయ కాలనీ గ్రామసభను జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పరిశీలించారు.

అభయహస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



కరకగూడెం : చిరుమల్ల గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

కరకగూడెం/ పినపాక, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చిరుమళ్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొమరం కాంతారావు, సర్పంచ్‌లు పోలెబోయిన శ్రీవాణి, పాయం నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చిరుమళ్ల పెద్దవాగుపై వంతెన తెగిపోవడంతో మంగళవారం ఎమ్మెల్యే పాయం నాయకులతో కలిసి పరిశీలించారు. పినపాక మండలంలోని సింగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం

పర్ణశాల, జనవరి 2: దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్లపల్లి, గౌరారం, పెద్దనల్లబల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించారు. ప్రతి ఒక్కరి నంచి అధికారులు ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఆర్డీవో మంగీలాల్ మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసేవారు దరఖాస్తులోని మొదటి పేజీలో రేషన్ కార్డు ఉన్న కాలం వద్ద కొత్త రేషన్ కార్డు కోసం అని రాయాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ పరంధామరెడ్డి, ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ లక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి, కార్యదర్శి రాజేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే జారే

దమ్మపేట రూరల్, జనవరి 2 : అర్హులకు అవసరమైన సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా పాలన నిర్వహిస్తునట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలపల్లి, మల్కారం, దమ్మపేట పంచాయతీల్లో మంగళవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభలను ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల : దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

అన్నపురెడ్డిపల్లి, జనవరి 2 : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని డీపీవో రమాకాంత్ అన్నారు. అన్నపురెడ్డిపల్లి, పెద్దిరెడ్డిగూడెం పంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలను ఆయన సందర్శించి దరఖాస్తులను పరిశీలించి మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నపురెడ్డిపల్లి ప్రజాపాలన గ్రామ సభను పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కే. మాధవి పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనసూయ, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో అన్నపూర్ణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దమ్మపేటరూరల్ : దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి : దరఖాస్తులు పరిశీలిస్తున్న డీపీవో రమాకాంత్

చర్ల మండలంలో..

చర్ల, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకం అమలులో భాగంగా మంగళవారం మండలంలోని సత్యనారాయణపురం, చర్ల, పెద్ద మిడిసిలేరు, ఉప్పరిగూడెం గ్రామ పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గ్రామసభలను సందర్శించి ప్రజలను వివరాలు తెలుసుకున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఎంపీడీవో రామకృష్ణ, ఈవో కృష్ణ, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

గుండాల మండలంలో..

గుండాల, జనవరి 2: మండలంలోని పడుగోనిగూడెం, ముత్తాపురం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం సాయనపల్లి, దామరతోగు గ్రామసభలు నిర్వహిస్తారని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగా, ఎస్సై కిన్నెర రాజశేఖర్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో వలి, పంచాయతీ కార్యదర్శి అకుల్, కారోబర్ రామనాథం, దారఖాస్తుదారులు పాల్గొన్నారు.

టేకులపల్లి మండలంలో..

టేకులపల్లి, జనవరి 2: మండలంలోని తొమ్మిదోమైలుతండా, కిష్టారం, బర్లగూడెం, రాంచంద్రునిపేట, మద్రాస్‌తండా, గొల్లపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ప్రజలనుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఈసాల ఉపేందర్ బాబు, జర్పుల బిచ్చ, శంకర్‌నాయక్, విజయలక్ష్మి, రాంబాబు, రాజేందర్, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వీరబాబు, ఏవో అన్నపూర్ణ, ఎంపీవో గణేశ్‌గాంధీ, ఏఈలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జనవరి 2: మండలంలోని బాలాజీనగర్, మామిడిగూడెం, రేపల్లెవాడ, సుభాష్‌నగర్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. రేపల్లెవాడలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో బాలరాజు మాట్లాడతూ మండలంలో ఇప్పటి వరకు 8,585 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో చిరంజీవి, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ మండలంలో..

బూర్గంపహాడ్, జనవరి 2: మండలంలోని బూర్గంపహాడ్, ముసలిమడుగు, టేకులచెరువు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులు దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామసభల్లో తహసీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో సునీల్‌శర్మ, మండల వ్యవసాయాధికారి శంకర్, ట్రాన్స్‌కో ఏఈ ఉపేందర్, సర్పంచ్‌లు సిరిపురం స్వప్న, కుర్సం వెంకటరమణ, భూక్యా సుజాత, యూడీసీ రఘు, సూపరింటెండెంట్ రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తుల కరువు

చండ్రుగొండ, జనవరి 2 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో అభయహస్తం దరఖాస్తుల కొరత కొట్టొచ్చినట్లు కనపడింది. తిప్పనపల్లి, చండ్రుగొండ, తుంగారం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభల్లో దరఖాస్తులు లేక ఇబ్బందులు పడ్డారు. చండ్రుగొండ పంచాయతీ కార్యాలయంలో అధికారులను నిలదీశారు. తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో జరిగిన గ్రామసభలో దరఖాస్తులకు రశీదులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చండ్రుగొండ పంచాయతీ కార్యాలయంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు దరఖాస్తులు ఎందుకు సరిపడ తేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రేవతిని వివరణ కోరగా.. సాయంత్రం కల్లా పూర్తి స్థాయి దరఖాస్తులు గ్రామాల్లో అందజేస్తామని, రెండురోజుల పాటు గ్రామాల్లో దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఒక్కసారిగా గ్రామసభల వద్దకు జనం రావడంతో కొంత ఇబ్బంది కలిగిందని, ఇకపై అలాంటి పరిస్థితి ఏర్పడకుండా చూస్తామన్నారు.

బీజాపూర్ ఘటనపై మావోయిస్టుల లేఖ

కొత్తగూడెం క్రైం, జనవరి 2: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో జరిగిన ఘటనపై మావోయిస్టులు మంగళవారం లేఖను విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో సోమవారం సాయంత్రం జరిగిన ఎదురుకాల్పుల్లో మూడు నెలల చిన్నారి సోడి బామన్ మృతిచెందగా.. తల్లి సోడి మాసేకి తీవ్రంగా బుల్లెట్ గాయాలయ్యాయి. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మట్వండి గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ పేరుతో మంగళవారం విడుదలైన లేఖ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులపై భద్రతా దళాలను ఉసిగొలుపుతూ వారి ప్రాణాలను బలిగొంటోందని, ఇందులో భాగంగానే ఎదురుకాల్పుల పేరుతో పాలుతాగే మూడు నెలల చిన్నారి మృతికి కారణమైందని ఆరోపిస్తూ లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఘటనలో మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో బుల్లెట్ తగిలి చిన్నారి మృతిచెందగా, తల్లికి గాయాలయ్యాయని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిలింగం మీడియాకు వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బుల్లెట్ గాయాలతో చిన్నారి తల్లి చికిత్స పొందుతున్నట్లు ఐజీ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

అశ్వారావుపేట, జనవరి 2 : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో మంగళవారం కొందరు పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో దాడి చేశారు. దాడిలో వీరకృష్ణ, దుర్గా ప్రసాద్, నాగు, రామును అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.5,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భూ వివాదంలో ఘర్షణ

పాల్వంచ రూరల్, జనవరి 2: భూ వివాదంలో జరిగిన ఘర్షణలో ఇద్దరిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. తాండ్ర కృష్ణారావుకు రంగాపురంలో ఉన్న భూమిలో రెండు నెలల క్రితం ప్రహరీ ఏర్పాటు చేసుకున్నాడు. అప్పుడు అదే గ్రామానికి చెందిన మాళోతు తారాచంద్, విజయ్ కృష్ణారావుతో ఘర్షణ పడ్డారు. పంచాయతీ ప్రముఖులు సమస్యను పరిష్కరించారు. మళ్లీ సోమవారం ఇద్దరు భూయజమానితో ఘర్షణ పడి ప్రహరీని కూల్చివేశారు. కృష్ణారావును, అతని సైట్ మేనేజర్ జహీర్‌ను బెదిరించారు. జహీర్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత

సారపాక, జనవరి 2: సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల్లో ఇటీవల నిర్వహించిన బ్రిలియంట్ మెగా టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం ఎస్సై రాజ్‌కుమార్ బహుమతులు అందజేశారు.